నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023
WARANGAL HANUMAKONDA
పేజీలు PAGES : 16




మాట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

## బీజేపీ, కాంగ్రెస్‌ల డిపాజిట్ గల్లంతే..

- భారీ మెజారిటీ రావడం ఖాయం.. రాకేశ్‌రెడ్డి నిబద్ధత గల వ్యక్తి
- సమన్వయంతో ముందుకు సాగుతాం.. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- రాకేశ్‌రెడ్డి అనుచరులు సుమారు 600 మంది బీఆర్‌ఎస్‌లో చేరిక

2



బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కార్పొరేటర్ గుండు చందన-పూర్ణచందర్, చిత్రంలో మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నరేందర్, మేయర్ సుధారాణి

## బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

- గులాబీ గూటికి కార్పొరేటర్, ఉద్యమనేత, జన సేన నియోజకవర్గ ఇన్‌చార్జి
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్
- మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నన్నపునేని, మేయర్ సుధారాణి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేరిక

16



- మధ్య పేజీలో

# నర్సంపేట ప్రగతి పూదోట

- నియోజకవర్గ అభివృద్ధిలో 'పెద్ది' మార్క్
- కేసీఆర్ సర్కారు చొరవతో నిధుల వరద

**బీఆర్‌ఎస్‌తోనే ఐదేళ్లలో మారిన రూపురేఖలు.. హెల్త్‌హబ్‌గా రూపుదిద్దుకుంటున్న కేంద్రం**

- ప్రభుత్వ మెడికల్ కాలేజీకి రూ.183 కోట్లతో శంకుస్థాపన
- రూ.70 కోట్లతో 450 పడకల జిల్లా దవాఖాన నిర్మాణం
- ఇప్పటికే పనిచేస్తున్న టీ-డయాగ్నస్టిక్ సెంటర్, క్రిటికల్ సెంటర్ మంజూరు
- రాష్ట్రంలోనే ప్రథమంగా పైపులైన్ ద్వారా ఇంటింటికీ వంట గ్యాస్
- కన్నారావుపేట వద్ద తొలి హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్
- ఎత్తిపోతలతో గోదావరి జలాల సవ్వడి, వాగులపై చెక్‌డ్యాంలు
- రేపు నర్సంపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ రాక

*నర్సంపేట నియోజకవర్గం ఐదేళ్లలో విశేష ప్రగతి సాధించింది. బీఆర్‌ఎస్ సర్కారు చొరవతో నియోజకవర్గ రూపురేఖల్ని మార్చడంలో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తనదైన ముద్రవేశారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న ప్రతిపక్ష నాయకులు ఈ ప్రాంతాన్ని, గానీ ఇక్కడి సమస్యలను పట్టించుకోక నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో నిధుల వరద పారడంతో పాటు ఇచ్చిన హామీలను నెరవేర్చడం, మెడికల్ కళాశాల, హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్, జిల్లాస్థాయి ఆస్పత్రి, క్రిటికల్ కేర్ సెంటర్, తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ లాంటి ఇవ్వని హామీలనూ పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చింది. ఇలా ఉద్యమనేత, ఎమ్మెల్యే పెద్ది చొరవతో అనతికాలంలోనే నర్సంపేట అన్నింటా అద్భుతమైన అభివృద్ధి సాధిస్తోంది. కాగా రేపు నర్సంపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ రానుండగా ఎమ్మెల్యే పెద్ది ఆధ్వర్యంలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.*

*- వరంగల్, నవంబర్ 10 (నమస్తే తెలంగాణ)*



పరకాల : మల్లక్కపేట గ్రామంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

## మోసపోతే గోస పడుతం

- విపక్షాలను నమ్మితే ఆగమే.. కాంగ్రెస్, బీజేపీని తరిమికొట్టాలి
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం
- మరోసారి కేసీఆరే సీఎం కావాలి : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

16



నల్లబెల్లి : బోల్లోనిపల్లెలో కారుకే మా ఓటు అంటూ నినదిస్తున్న వృద్ధులు

## పెద్దికి బ్రహ్మారథం

- అడుగడుగునా నీరాజనాలు
- బతుకమ్మలతో మహిళల ఘన స్వాగతం
- నర్సంపేట నియోజకవర్గంలో హోరెత్తిన ప్రచారం
- గెలుపు ఖాయం.. మెజార్టీయే లక్ష్యం : ఎమ్మెల్యే పెద్ది

3లో



వేలేరు : ఎర్రబెల్లిలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్ కుమార్

## పెప్పర్ స్ప్రేతో 'పొన్నం' మతిభ్రమించింది

- హుస్నాబాద్ అభివృద్ధి అందుకే కనిపించడం లేదు
- అక్కడ చెల్లని వ్యక్తి ఇక్కడ ఏం చేస్తడు
- ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్
- వేలేరు, భీమదేవరపల్లి మండలాల్లో ప్రచారం

12

## సేవకుడిగా పనిచేస్తున్నా.. మూడోసారి గెలిపించండి

- అభివృద్ధిని చూసి ఆకర్షితులవుతున్న ఇతర పార్టీల నాయకులు
- కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటా
- వచ్చిపోయే నాయకుల చరిత్ర తెలుసుకోవాలి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్
- కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

14



కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్